క్లుప్తంగా

రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలి

భానుపురి : యాసంగి పంటల సాగు నిమిత్తం ఎస్సారెస్పీ రెండోదశకు ఈ నెల 8వ తేదీన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ నీటిని విడుదల చేశారని, ప్రాజెక్టులో నీటి లభ్యత లేని కారణంగా కేవలం ఆరుతడి పంటలను మాత్రమే సాగుచేసి నీటిని పొదుపుగా వాడుకోవాలని ఇరిగేషన్ సూర్యాపేట సర్కిల్ పర్యవేక్షక ఇంజనీర్ శివధర్మతేజ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వారబందీ పద్ధతిలో మార్చి నెలాఖరు వరకు నీటి విడుదల జరుగుతుందని పేర్కొన్నారు. శ్రీరాంసాగర్, లోయర్ మానేరు ప్రాజెక్టుల్లో నీరు తక్కువగా ఉన్నందున చివరి భూములకు సరిపడా నీటిని అందించలేమని, రైతులందరూ ఆరుతడి పంటలనే సాగు చేసుకోవాలని సూచించారు.

మూత్రపిండ సమస్యలకు శాశ్వత పరిష్కారం



మాట్లాడుతున్న డాక్టర్ శశికిరణ్

సూర్యాపేట : మూత్ర పిండ సమస్యలకు పూర్తి పరిష్కారం లభించేలా రోగులకు మూత్రపిండ మార్పిడి ఆపరేషన్ విజయవంతంగా చేపడుతున్నట్లు హైదరాబాద్ యశోద ఆస్పత్రి నెఫ్రాలజిస్ట్ కన్సల్టెంట్ డాక్టర్ శశికిరణ్ అన్నారు. మూత్ర పిండాల మార్పిడి చేయించుకున్న రోగి భద్రారెడ్డితో గురువారం జిల్లా కేంద్రంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుజూర్‌నగర్ మండలం వేపలసింగారం గ్రామానికి చెందిన భద్రారెడ్డి 2014లో మూత్ర పిండాల వ్యాధితో మలక్‌పేట యశోద ఆస్పత్రిలో చేరగా విజయవంతంగా మూత్రపిండ మార్పిడి చేసినట్లు తెలిపారు. అప్పటి నుంచి అతడికి మూత్రపిండ సమస్యలు తలెత్తలేదని, పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని తెలిపారు. రోగులు యశోద ఆస్పత్రిలో అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో యూనిట్ హెడ్ చిదుర శ్రీనివాస్, మార్కెటింగ్ మేనేజర్ వాసుకిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : గత నెలలో నిర్వహించిన డాక్టర్ ఏఎస్ రావు అవార్డ్స్ కౌన్సిల్ ప్రతిభా పరీక్షల్లో జిల్లా కేంద్రంలోని సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. 10వ తరగతికి చెందిన కె.హరిణి, ఆర్.సాత్విక్‌సాయి, ఆర్.రోహన్‌రెడ్డి, ఎం.అనుదీప్‌రెడ్డి, వై.సాయి కార్తీక్, ఎ.సాయి ప్రణీత్, ఎ.ఆకాశ్ రెండవ లెవల్‌కు అర్హత సాధించారు. 9వ తరగతికి చెందిన జి.శ్రీజ, సాయిస్నృజన, ప్రజ్ఞారెడ్డి, ఎస్.సాయిగోకుల్, నందా కిషోర్, ప్రణవి రెండవ లెవల్‌కు అర్హత సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులను అభినందించారు.

ఆటవస్తువుల బహూకరణ

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు సహకరించాలని రామన్నగూడెం సర్పంచ్ రమావత్ పీరమ్మ కోరారు. గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు వజ్జె లక్ష్మీనర్సు జ్ఞాపకార్థం అతడి మనవడు వజ్జె అభిజిత్‌సాయి గురువారం పాఠశాలకు సుమారు రూ.10 వేల విలువ చేసే ఆటవస్తువులను బహూకరించారు. కార్యక్రమంలో వజ్జె వీరయ్యయాదవ్–స్వప్న దంపతులు, హెచ్‌ఎం చిప్పలపెల్లి ధర్మయ్య, ఉపసర్పంచ్ వాక సుధాకర్, దోరెపల్లి మధు, పులిచర్ల నరహరి, ధనమ్మ, రమావత్ భీముడు, వజ్జె సైదులు, పొట్టిపాక శైలజ, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతలు పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

అర్వపల్లి : అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను జాజిరెడ్డిగూడెంలో భక్తులు గురువారం ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఈ నెల 22న ప్రతి ఒక్కరూ ఇళ్లలో దీపాలు వెలిగించి పూజలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్, గ్రామస్తులు కీర్తి వెంకటేశ్వర్లు, దాసరి సోమయ్య, బొల్లం సైదులు, కుంభం సురేష్, నిమ్మల నిరంజన్, జె.రాంప్రసాద్, కుంభం మల్లయ్య, జహంగీర్, గుడిపల్లి సులోచన, సుతారపు లక్ష్మమ్మ, మీలా సోమలక్ష్మి, బొల్లం మాధవి, కీర్తి విజయ, ఎం.కవిత, దాసరి అనిత తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పెన్‌పహాడ్ : అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ వెంకన్నగౌడ్ గురువారం తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన మూడు ట్రాక్టర్ల ద్వారా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా దోసపహాడ్ మూసీ నుంచి ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు.

ముందస్తుగా సంక్రాంతి వేడుకలు



సూర్యాపేట టౌన్ : జీఆర్ వివేకావాణి పాఠశాలలో సంక్రాంతి వేడుకలు..



తుంగతుర్తిలోని డీఆర్ఆర్ఎం పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని 60ఫీట్ రోడ్డులో గల జీఆర్ వివేకావాణి హై స్కూల్‌లో గురువారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు రంగురంగుల ముగ్గులు వేశారు. అలాగే పతంగులు ఎగురవేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సంతోష్‌శర్మ, ప్రిన్సిపల్ స్వప్న పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో గురువారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సంక్రాంతి వేడుకలకు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు. ఉపాధ్యాయులు ఈ పండుగ విశిష్టతను పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విపిన్‌కుమార్, హెచ్‌ఎం గిరిజ, ఉపాధ్యాయులు కె.చంద్రశేఖర్, పి.సంతోష, రమ, రజిత తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మండల కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో గురువారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గంగిరెద్దులతో విన్యాసాలు చేయించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నగేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాగారం : సంక్రాంతి పండుగను పరస్కరించుకొని నాగారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గురువారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వర్దెల్లి మల్లయ్య మాట్లాడారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటమల్లు, వీరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో గురువారం ముందస్తుగా సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, రేణుక, మమత, స్వాతి, షాహిన, శోభ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలోని మాంటిస్సోరి పాఠశాలలో ముగ్గులు వేస్తున్న చిన్నారులు



నాగారం ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

కొనసాగుతున్న ధనుర్మాస పూజలు

భానుపురి : పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం 26వ రోజు ఆలయ అర్చకుడు నల్లాన్ చక్రవర్తుల మురళీధరచార్యులు ధనుర్మాసం విశిష్టతను భక్తులకు తెలిపారు. మహిళలు సామూహికంగా పాశురాలు పఠించారు. గోదాదేవిని కీర్తిస్తూ మంగళహారతులతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాశెట్టి విజయ్‌కుమార్, కందిమల్ల శంకర్, కర్నాటి శ్రీనివాసు, రమ, గోపారపు రాజు, స్వరూపారాణి ఆండాల్ గోష్టి, వికాస తరంగిణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



భానుపురి : వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలకు హాజరైన భక్తులు

'ఫెల్లోషిప్‌పై ప్రకటనను ఖండిస్తున్నాం'

దురాజ్‌పల్లి : సూర్యాపేట పట్టణ పాస్టర్స్ ఫెల్లోషిప్ రద్దు కాలేదని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ సీనియర్ సంఘ కాపరి డాక్టర్ ఎం.ప్రభుదాస్ ఇచ్చిన ప్రకటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పట్టణ పాస్టర్స్ ఫెల్లోషిప్ అధ్యక్షుడు గాబ్రియేల్ అన్నారు. క్రైస్తవులకు అందించే దుస్తుల పంపిణీపై విచారణ జరిపించి పేద క్రైస్తవులకు అందేలా చర్యలు తీసుకోవాలని గురువారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సీహెచ్ ప్రియాంకను కలిసి విన్నవించారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏనాడూ ఫెల్లోషిప్ మీటింగ్‌కు హాజరుకాని, ఫెల్లోషిప్‌లో ఏ పోస్టులేని, కనీసం పాస్టర్స్‌కు సంబంధంలేని వ్యక్తి ప్రెస్ మీట్ పెట్టి ఫెల్లోషిప్ రద్దు కాలేదని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. సూర్యాపేట టౌన్ ఫెలోషిప్ కాలపరిమితి ముగియడంతో గౌరవ అధ్యక్షుడు, గౌరవ సలహాదారులు, పెద్దలందరి సమక్షంలో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీని చూసి ఓర్వలేక ఏ అధికారం లేని వారు లేనిపోని ప్రకటనలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ధరావత్ లాకు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ జాన్ పాల్, గౌరవ అధ్యక్షుడు బిషప్ సీహెచ్. సాల్మాన్ రాజు, బిషప్ దుర్గం ప్రభాకర్, జాన్ మార్క్, హాజర్య, ధరావత్ లాజర్ నాయక్, పాస్టర్ కె. హెబ్రా, పాస్టర్ దుర్గ ప్రసాద్, పాస్టర్ వి.విజయ రాజు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పాస్టర్స్ సంఘం నాయకులు

దరఖాస్తుల ఆహ్వానం

నాగారం : పసునూర్ మోడల్‌స్కూల్‌లో 2024–25 విద్య సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్ల కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కుంట రమేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 6వ తరగతిలో 100సీట్లు, 7 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లకు విద్యార్థుల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ నెల 22 నుంచి ఫిబ్రవరి 22వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 2న ప్రవేశపరీక్ష నిర్వహిస్తారని తెలిపారు.

నూతన సంవత్సర క్యాలెండర్ల ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టరేట్ ఏఓ



తుంగతుర్తిలో..

సూర్యాపేటటౌన్ : జిల్లా పెన్షనర్ల సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను గురువారం జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ఏఓ సుదర్శన్‌రెడ్డి, ఏటీఓ శ్రీనివాసరావు, ఎస్‌టీఓ శ్రీనివాస్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెడిద సోమయ్య మాట్లాడారు. రాష్ట్రంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లు వెంకట్రామ్‌రెడ్డి, కోశాధికారి మన్నె యాదగిరి, సత్యనారాయణ, శేఖర్, వై.అంజయ్య, సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

చివ్వెంల : తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పబ్బతి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి కొత్త వెంకట్ రెడ్డి, హెచ్‌ఎం రేణుక, గిరిప్రసాద్, గౌసియా, తమీమ్ సుల్తానా పాల్గొన్నారు.

తుంగతుర్తి : డీటీఎఫ్ 2024 సంవత్సర క్యాలెండర్లు, డైరీని గురువారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ మండల అధ్యక్షుడు షేక్.ఉమర్ మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం కొండగడ్పుల యాకయ్య, డీటీఎఫ్ నాయకులు మిర్యాల మధు, విజయ్‌కుమార్, వీరబాబు, నవీన్, ప్రసాద్, మంగు, లక్ష్మణ్, శ్రీనివాస్, కృష్ణవేణి, హరిత తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల పరిషత్ కార్యాలయంలో డీటీఎఫ్ క్యాలెండర్, డైరీలను ఎంఈఓ నకిరేకంటి రవి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ దశరథ రామారావు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామకృష్ణ, జానీషరీఫ్, భిక్షం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతనకల్ : డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మండల విద్యాధికారి రాములు నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధిలో డీటీఎఫ్ ఉపాధ్యాయుల పాత్ర కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు అబ్రహం, నకిరేకంటి వెంకన్న, సైదులు, భిక్షం, యాదగిరి, వెంకటరమణ, హన్మంతు, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తా

● తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

నాగారం : పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కూరం మణివెంకన్న అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరుతో సర్పంచ్‌ల పాలన ముగుస్తుందని, వారి స్థానాల్లో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో నియంతృత్వ పాలన అంతమై ప్రజాపాలన ప్రారంభమైందని అన్నారు. అధికారులు స్వేచ్ఛగా పనిచేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. వారబంధి పద్ధతిలో ఎస్సారెస్పీ నీరు విడుదలవుతుందని, యాసంగిలో రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని అన్నారు. అనంతరం ఆయాశాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యేగా గెలిచి మొదటిసారి మండల సర్వసభ్య సమావేశానికి వచ్చిన సామేల్‌ను పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ జి.శోభారాణి, పీఏసీఎస్ చైర్మన్ పాలేపు చంద్రశేఖర్, ఏడీఏ జగ్గునాయక్, ఎంఈఓ బి.బాలునాయక్, ఏఓ గణేష్, ఇరిగేషన్ డీఈఈ పిచ్చయ్య, మిషన్‌భగీరథ డీఈఈ గుండురావు, పీఆర్ డీఈఈ కొండయ్య, ఏఈఈ రవికుమార్, విద్యుత్ ఏఈఈ మహేంద్రకుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ చందన, డాక్టర్ హర్షవర్ధన్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి పాల్గొన్నారు.



నాగారం : మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్



తిరుమలగిరి : సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

నాగారం మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలు గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేల్ వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ, కన్నెబోయిన వెంకటభిక్షం, చిప్పలపల్లి కృష్ణ, క్రాంతి, ఈదయ్య, జంగిడి నర్సయ్య, డి.నర్సయ్య, ఎల్క క్రాంతి, యహూన్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్‌ను సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు కందుకూరి కృష్ణమాచారి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు ఎల్సోజు నరేష్, సీనియర్ నాయకులు రాపాక సోమేష్, మోహన్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సామేల్‌కు వినతి

తమ సమస్యలు పరిష్కరించాలని తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని సుందరయ్య కాలనీవాసులు గురువారం ఎమ్మెల్యే మందుల సామేల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా సుందరయ్య కాలనీలో గుడిసెలు వేసుకొని ఉంటున్నామని తెలిపారు. కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్.పరమేష్, పి.గణేష్, నగేష్, మల్లేష్, నాగరాజు, రాజు, స్వర్ణలత పాల్గొన్నారు.

నూతనకల్ : మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ గురువారం పరామర్శించారు. మండల కేంద్రంలోని మారగాని జయమ్మ, సూరారపు అంజమ్మ, లింగంపల్లి గ్రామానికి చెందిన కట్టోజు భిక్షం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, భూరెడ్డి ఉషారాంకిషన్‌రావు, ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, మరాటి రామస్వామి, తీగల మల్లారెడ్డి, బొల్లెపల్లి అశోక్, బండపల్లి సాగర్, అశోక్‌రెడ్డి, గుర్రం సత్యనారాయణగౌడ్, కట్టా మల్లారెడ్డి, బొడ్డుపల్లి అంజయ్య, పసుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులు ఓటరుగా నమోదు కావాలి



నూతనకల్ : మాట్లాడుతున్న తహసీల్దార్

నూతనకల్ : ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గానికి జరగనున్న ఎన్నికల్లో ఓటు హక్కు కోసం పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు కావాలని తహసీల్దార్ శ్రీనివాసరావు కోరారు. గురువారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదుపై బీఎల్‌ఓలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. 1.11.2020 నాటికి డిగ్రీ ఉత్తీర్ణత కలిగిన ప్రతి ఒక్కరూ ఫారం 18 ద్వారా ఓటరుగా నమోదు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, ఎంఈఓ రాములు నాయక్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, బీఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కుకు అర్హులైన పట్టభద్రులు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ బ్రహ్మయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు కూడా మళ్లీ కొత్తగా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

మద్దిరాల : అర్హులైన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్సీ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 01–11–2020వ తేదీ లోపు డిగ్రీ పూర్తి చేసి ఉండాలని, ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ, పాస్‌ఫొటో, డిగ్రీ ప్రొవిజనల్ జత చేసి ఆన్‌లైన్‌లో గానీ, స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గానీ వచ్చే నెల 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

లబ్ధిదారులకు న్యాయం చేయాలని వినతి



తుంగతుర్తిలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేస్తున్న దళితబంధు లబ్ధిదారులు

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు నిధులను విడుదల చేసి లబ్ధిదారులకు న్యాయం చేయాలని గురువారం వారు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ భీంసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తాము గత ఐదు నెలల క్రితం రెండవ విడత దళిత బంధు పథకానికి దరఖాస్తు చేసుకున్నామని, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం దళితబంధు మంజూరు చేసిందన్నారు. కానీ ఎన్నికల కోడ్ రావడంతో నిధులు నిలిచిపోయాయని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దళితబంధు పథకాన్ని కొనసాగించి లబ్ధిదారులకు డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో చింతకుంట్ల మనోజ్, పుల్లూరు పరశురాములు, అంబేద్కర్, సాయికిరణ్, వెంకటేష్, జనార్దన్ ఉన్నారు.

మద్దిరాల : రెండో విడత దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలని దళితబంధు లబ్ధిదారులు గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సరోజకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేష్, లబ్ధిదారులు రాంబాబు, మల్లేష్, సైదులు, వెంకన్న, మల్లేష్, గణేష్, నాగేష్, సత్తయ్య, రవి, రాజు పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పెన్‌పహాడ్ : అనాజిపురం ఆదర్శ పాఠశాలలో పదో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రమీల మాట్లాడారు. విద్యార్థులు విద్య, క్రమశిక్షణతో భవిష్యత్‌లో మంచి పౌరులుగా ఎదగాలని కోరారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభల పోస్టర్ల ఆవిష్కరణ

తుంగతుర్తి : సీపీఐ(ఎంఎల్), సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా, సీపీఐ(ఎంఎల్) రివల్యూషనరీ ఇన్షియేటివ్‌లు వీలీనమవుతున్న సందర్భంగా మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యతా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, కాసర్ల దుర్గయ్య, పీవైఎల్ జిల్లా నాయకులు వేర్పుల పరశురాం, తలారి మీనయ్య, వెంకన్న, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తిలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు

ఎంఈఓకు సన్మానం

నాగారం : ఇటీవల నూతనంగా ఎన్నికైన టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు పి.నాగేశ్వర్‌రావు, ఉపాధ్యక్షురాలు కె.బిందులత, ప్రధాన కార్యదర్శి ఆర్.యాదయ్యలు మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో గురువారం ఎంఈఓ బి.బాలునాయక్‌ను కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారానికి టీఎస్ యూటీఎఫ్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ నాయకులు జి.కమల, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అభిషేకం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానందలక్ష్మీ నర్సింహస్వామి ఆలయంలో నూతనంగా కల్యాణమండపాన్ని నిర్మించడాన్ని పురస్కరించుకొని గురువారం బిందె తీర్థ అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మూసీనది నుంచి బిందెలలో నీటిని తెచ్చి జలాభిషేకం జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నర్సింగ నాగమ్మశ్రీనివాస్‌గౌడ్, శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, కీర్తి వెంకటేశ్వర్లు, బింగి కృష్ణమూర్తి, బొల్లం సైదులు, శిగ రవి, భక్త మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

'రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేశా'

తిరుమలగిరి : వ్యవసాయ మార్కెట్‌లో రైతులకు మద్దతు ధర వచ్చేలా, రైతుల సంక్షేమం కోసం కృషి చేశానని తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్ అన్నారు. చైర్మన్ పదవి గురువారం ముగిసినందున విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదవులు ఉన్నా లేకున్నా ప్రజాసేవలో భాగస్వామిని అవుతానని తెలిపారు. తనను మార్కెట్ చైర్మన్‌గా నియమించిన సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

రేపు కాకి దయాకర్ రెడ్డి విగ్రహావిష్కరణ

ఆత్మకూర్(ఎస్) : మలిదశ తెలంగాణ ఉద్యమనేత, మాజీ ఎంపీపీ కాకి దయాకర్ రెడ్డి విగ్రహాన్ని ఆత్మకూరు మండల కేంద్రంలో ఈ నెల 13వ తేదీన మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు కాకి కృపాకర్ రెడ్డి, కాకి జార్జిరెడ్డిలు తెలిపారు. గురువారం వారు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాకి దయాకర్‌రెడ్డి పార్టీలకు అతీతంగా 40 ఏళ్లుగా ప్రజలకు సేవలందించారని గుర్తు చేశారు. విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, నకిరేకల్, తుంగతుర్తి ఎమ్మెల్యేలు వేముల వీరేశం, మందుల సామేలు హాజరుకానున్నారని తెలిపారు. కాకి దయాకర్‌రెడ్డి అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యుదాఘాతంతో పాడి గేదెలు మృతి

అర్వపల్లి : విద్యుదాఘాతంతో నాలుగు పాడి గేదెలు మృతిచెందాయి. వివరాలు.. జాజిరెడ్డిగూడెం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన శీలం నాగేష్, తాడూరి మల్లయ్య, మేడిపల్లి చిననర్సయ్య, గంట రవికి చెందిన పాడి గేదెలు గురువారం మేత కోసం గ్రామ శివారులోని మూసీ నదికి వెళ్లాయి. అయితే నదిలో పొలాల వెంట గేదెలు మేత మేస్తుండగా అప్పటికే సమీపంలో విద్యుత్ వైరు తెగిపడి ఉంది. ఈ విద్యుత్ వైరును తగిలిన నాలుగు గేదెలు అక్కడికక్కడే మృతిచెందాయి. మృతిచెందిన గేదెల విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని, ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

యోగానంద లక్ష్మీనర్సింహుడికి ఊంజల్ సేవ

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానంద లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా గురువారం ఊంజల్ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఊయలపై నర్సింహస్వామి, గోదాదేవిలను ఉంచి ఊపారు. ధనుర్మాస ఉత్సవాలకు సంబంధించి 25వ పాశురాన్ని భక్తులు పఠించగా అర్చకులు పాశుర విశిష్టతను తెలియజేశారు. అలాగే మహిళలు గోదాదేవికి మంగళహారతులిచ్చి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు అర్వపల్లి రాంబాబుఅయ్యంగార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

అడివెంలలో గ్రామసభ

అర్వపల్లి : అడివెంలలో గతేడాది ఉపాధిహామీ పథకం నందు చేపట్టిన పనులపై గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పనులపై చర్చించారు. త్వరలో సోషల్ ఆడిట్ చేపట్టనున్నట్లు ఉపాధిహామీ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాళ్ల పద్మవెంకటయ్య, ఏపీఓ చిలుక ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి మహాలక్ష్మి, డీఆర్‌పీ స్వాతి, టీఏ యాదమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ చెరుకు గంగ, గ్రామస్తులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో 'మీట్ ది పేరెంట్స్'

తిరుమలగిరి : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గురువారం మీట్ ది పేరెంట్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు గ్రామంలోని విద్యార్థుల ఇంటింటికీ వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని వారి తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు జానయ్య, ఉపేంద్ర, శ్రీనివాస్, రాజేశ్వరి, రవీందర్, యాదగిరి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.